# కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం

IT/2024-25

తేది : 06.02.2025.

## అతి ముఖ్యమైన సర్క్యులరు

విషయము : బ్యాంకు నందు లావాదేవీలు మరియు ఇతర సమాచార మార్పిడి కొరకు Bank Domain మెయిల్ ఐడిలు మరియు Proxy Services ను మాత్రమే వినియోగించవలసినదిగా- ఆదేశించుట- గురించి.

సూచిక :
1. నాబార్డు వారి సర్క్యులరు నెం. 315/DoS-31/2019, dt.10.12.2019.
2. నాబార్డు వారి సర్క్యులరు నెం. EC.No.85/DoS/08/2021-22, dt.27.04.2021.
3. నాబార్డు వారి సర్క్యులరు నెం. EC.No.132/DoS-12/2021, dt.17.06.2021
4. ఆప్కాబ్ వారి సర్క్యులరు నెం. Bkg/Recon/2021-22, dt.12.07.2021.
5. కేంద్ర కార్యాలయపు సర్క్యులరు నెం. IT/2021-22, తేది : 22.07.2021.
6. కేంద్ర కార్యాలయపు సర్క్యులరు నెం. IT/2023-24, తేది : 24.01.2024.

పై సూచికల దాఖలా బ్యాంకు నందు సమాచార మార్పిడి కొరకు బ్యాంకు పేరుతో ఉన్న domain మెయిల్స్‌ను మాత్రమే ఉపయోగించవలసినదిగా ఆదేశించుట జరిగినది. ఇందుకు గాను, బ్యాంకు domain పేరుతో ఉన్న Mail IDs ను అన్ని బ్రాంచీలకు, సెక్షన్లకు మరియు నోడల్ అధికారులకు create చేయించి కంప్యూటర్ సెక్షన్ నుండి తెలియచేయుట జరిగినది. ఆయా Mail IDs వివరములను మరలా ఈ సర్క్యులరుతో పాటు జతపరచటమైనది.

నిత్యం పెరుగుతున్న సైబర్ మోసాల దృష్ట్యా అన్ని బ్రాంచీలయందు ఇంటర్నెట్ కనెక్షన్‌ను తొలగించుటకు నిర్ణయించుట జరిగినది. అందుకు ప్రత్యామ్నాయంగా బ్యాంకు నందు Proxy Services ను Implement చేయడం జరిగినది.

Proxy Services అనగా ప్రతి బ్రాంచి నందు ఒక CBS IP నకు Internet access (బ్యాంకు నందు వినియోగించే Secured Websites వరకు మాత్రమే) వచ్చేలాగా Implement చేయుట జరిగినది. ప్రతి బ్రాంచికి White list చేయబడిన CBS IPలు మరియు white listed websites in Proxy ఇందుతో జతపరచడమైనది. వీటికి అదనంగా ఇంకా ఏమైనా Secured Websites కూడా అవసరమైనచో Central Office నందు గల Computer Section వారిని సంప్రదించగలరు. ఈ సర్క్యులర్ నందు పేర్కొనబడిన Instructionsకు విరుద్ధంగా Other Sources(అనగా Dongles, Wifi receivers etc.,) ద్వారా ఇంటర్నెట్‌ను వినియోగించినా మరియు అందు మూలంగా ఎదురయ్యే వివిధ Cyber attack Risk లకు ఆయా సంబంధిత బ్రాంచి సిబ్బంది మాత్రమే బాధ్యత వహించవలసివున్నది. అందుకు బ్యాంకు ఎటువంటి బాధ్యత వహించదు.

కావున, అన్ని బ్రాంచీలు/సెక్షన్స్/డి.సి.పి.సిల చీఫ్ మేనేజర్లు/మేనేజర్లు ముందు జాగ్రత్త చర్యగా మీ పరిధిలోని సిబ్బందికి సదరు విషయములను తెలియచేసి వారికి కేటాయించిన Proxy Services ద్వారా Internet ను access చేయవలసినదిగాను మరియు domain Mail IDs ను మాత్రమే వినియోగించవలసినదిగా ఆదేశించడమైనది.

ముఖ్య కార్యనిర్వహణాధికారి

టు
అందరు బ్రాంచి చీఫ్ మేనేజర్లు/మేనేజర్లు మరియు బ్యాంకు సిబ్బందికి
నకలు : అందరు ఎ.జి.యమ్.లు, డి.జి.యమ్.లు మరియు జి.యమ్.లకు
కేంద్ర కార్యాలయము మరియు ప్రాంతీయ కార్యాలయము నందు గల అన్ని సెక్షన్లకు

File Name : E:C mydocument\IT Section\Circular_Instruction of Maintain the Mail ID_29.01.2024.